
# నవభూమి హైదరాబాద్
05 మే,2025 సోమవారం|పేజీలు:8
www.epaper.navabhoomi.in


# ఈదురు గాలులకు ఊడిపడిన చర్లపల్లి టర్మినల్ రేకులు

- ఇటీవలే ప్రారంభించిన చర్లపల్లి టెర్మినల్
- చర్లపల్లి టర్మినల్ ప్రవేశద్వారానికి మరమ్మతులు
- హుటాహుటిన ఉన్నతాధికారులతో కలిసిన పరిశీలించిన జీఎం
- నాసిరకం పనులు జరిగాయంటూ పలువురి విమర్శలు



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

రాష్ట్రంలో వాతావరణం ఎప్పటికప్పుడు మారు తోంది. మూడు రోజులుగా భిన్నమైన వాతావర ణంతో రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శనివారం సైతం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురవగా పలుచోట్ల భారీగా ఈ దురుగాలులు వీచాయి. ఈ నేపథ్యంలోనే చర్లపల్లి రైల్వే టర్మినల్ పైకప్పు రేకులు ఈదురు గాలులకు ఎగిరిపడ్డాయి. సమీపంలో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతోపాటు పలుచోట్ల చె ట్లకొమ్మలు విరిగిపోయాయి. ఇక, ఆదిలాబా ద్, నిర్మల్, వికారాబాద్, సం గారెడ్డి, కామారెడ్డి, రంగారెడ్డి, సిరిసిల్ల జిల్లాల్లో రానున్న రెండు రోజులు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉంది.

### చర్లపల్లి టర్మినల్ ప్రవేశద్వారానికి మరమ్మతులు

చర్లపల్లి రైల్వే శాటిలైట్ టర్మినల్ ప్రవేశ ద్వారానికి ఇరువైపులా ఊడిపడ్డ పైకప్పునకు ఆదివారం మరమ్మతులు నిర్వహించారు. శనివారం సాయంత్రం ఈదురు గాలులకు పైకప్పు ఊడిపడ్డ విషయం తెలిసిందే. కాగా, దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ ఉన్నతాధికారులతో కలిసి టర్మినల్‌ను ఆదివారం పరిశీలించారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# ఏటీఎంలో డబ్బులు డ్రా చేస్తున్నారా ఇది తెలుసుకోండి

**హైదరాబాద్, ,నవభూమి ప్రతినిధి, మే 4:** ఏటీఎంలలో డబ్బులు డ్రా చేసే వారినే లక్ష్యంగా చేసుకుని కొత్త రకం మోసానికి తెరలేపారు కొందరు దుండగులు. డబ్బు డ్రా చేసేందుకు వచ్చిన వ్యక్తులకు మాయ మాటలు చెప్పి డబ్బులు రాకుండా చేయడం.. ఆపై వారు వెళ్లిపోగానే ఆ డబ్బును ఈ కేటుగాళ్లు తీసేసుకోవడం చకచకగా జరిగిపోయేవి. ఇలా ఒకటి కాదు రెండు దాదాపు 12 సార్లు ఇదే విధంగా వినియోగదారులను మోసం చేసి డబ్బును కాజేశారు. అయితే తాము డబ్బును విత్ డ్రా చేయన్నప్పటికీ తమ అకౌంట్‌లో నుంచి డబ్బులు కట్ అయినట్లు మెసేజ్‌లు రావడంతో వినియోగదారులు అవాక్కయ్యారు. ఈ విషయాన్ని పోలీసులకు తెలపడంతో ఆ దుండగుల భరతం పట్టారు పోలీసులు. ఇంతకు ఏం జరిగిందో ఈ స్టోరీలో చదవండి. బ్యాంకు సెలవు రోజును ఎంచుకుని భద్రతా సిబ్బంది లేని ఏటీఎంలను లక్ష్యంగా చేసుకుని కొత్త తరహా దొంగతనాలకు తెరలేపిన అంతర్రాష్ట్ర దొంగలను తిరుమలగిరి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఏటీఎంల వద్ద వీరు ఏ విధంగా దొంగతనం చేశారనే వివరాలను తిరుమలగిరి ఏసీపీ రమేష్ తెలియజేశారు. ఏటీఎంల వద్ద వినియోగదారులను మోసం చేసి డబ్బులు కాజేసిన నిందితులు ఉత్తరప్రదేశ్‌కు చెందిన అతిక్ అహ్మద్, మహమ్మద్ డానిష్‌గా గుర్తించారు. వీరు వృత్తిరీత్యా డ్రైవర్లుగా పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. యూపీకి చెందిన ఈ ఇద్దరు దుండుగులు ముంబైలో నివాసం ఉంటున్నారని, ముంబైలోనే ఈ తరహా దొంగతనానికి ప్రణాళిక రచించినట్లు ఏసీపీ తెలిపారు. దొంగతనం ఎలా చేశారంటే ఈనెల 27న ఆర్డీఏ కార్యాలయం సమీపంలోని ఎస్బీఐ బ్యాంక్ వద్ద ఉన్న ఏటీఎంలో నగదు ఉపసంహరణ కోసం వచ్చే వినియోగదారులను తప్పుదోవ పట్టించి నగదును అపహరించినట్లు తెలిపారు. ఏటీఎంలలో నగదును విత్ డ్రా చేసే సమయంలో



డిస్పెన్సర్‌కు టేపు అతికించి డబ్బులు రాకుండా ఇరుక్కుపోయేలా చేశారు దుండగులు. ఇవేమీ తెలియని వినయోగదారులు ఎప్పటి లాగే ఏటీఎంకు వచ్చి డబ్బులు విత్‌డ్రా చేసేందుకు ప్రయత్నించారు. అయితే ఎంత చేసినా డబ్బులు రాకపోవడంతో తిరిగి వెళ్లిపోయారు. వారు వెళ్లిన వెంటనే దుండగులు అక్కడకు చేరుకుని వెంటనే టేపును తొలగించి డబ్బులు తీసుకునే వారు. ఇదంతా కూడా అక్కడ సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. నగదు విత్ డ్రా చేయకముందే తమ ఖాతాల నుంచి డబ్బులు డ్రా చేసినట్లు సందేశాలు రావడంతో బ్యాంకు అధికారులకు వినియోగదారులు ఫిర్యాదు చేశారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బ్యాంకు అధికారులు తిరుమలగిరి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. సీసీ కెమెరాల ఆధారంగా విచారణ జరుపగా దుండగులు చేసి ఘనకార్యం బట్టబయలైంది. ఒకే రోజు 12 సార్లు దొంగతనం చేసినట్లు కూడా పోలీసులు గుర్తించారు. దుండగులను పట్టుకున్న పోలీసులు వారి వద్ద నుంచి రూ.70 వేల నగదుతో పాటు చోరీకి వినియోగించిన కారును కూడా స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. ఇలాంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బ్యాంకు అధికారులకు, వినియోగదారులకు తిరుమలగిరి ఏసీపీ రమేష్ సూచించారు.

# సికింద్రాబాద్ ఎస్బిఐలో భారీ అగ్నిప్రమాదం

- అగ్నిమాపక సిబ్బంది , పోలీసుల సహాయంతో
- తప్పిన మరింత ప్రమాదం
- కోట్ల విలువైన రుణాల డాక్యుమెంట్లు బూడిద పాలు

**కంటోన్మెంట్ ,నవభూమి ప్రతినిధి, మే 4:** సికింద్రాబాద్ ప్యాట్నీ సర్కిల్లోని ఎస్బిఐ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ ఆర్ ఎ సి పి సివింగులో భారీ అగ్ని ప్రమాదం జరిగింది . ఆదివారం సాయంత్రం అధికారుల కథనం ప్రకారం ఐదున్నర గంటల ప్రాంతంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ ఐదవ అంతస్తులోని రకరకాల లోన్లు ఇచ్చే ఆర్ ఏ సి పి సి లో ప్రమాదం ప్రారంభమైంది . అప్రమత్తమైన సెక్యూరిటీ సిబ్బంది స్థానిక పోలీసులకు ఫైర్ ఇంజన్లకు సమాచారం అందించడంతో సికింద్రాబాద్ ప్యారడైస్ వద్ద ఉన్న ఫైర్ స్టేషన్ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి మల్కాజ్గిరి మౌలాలి ఉప్పల్ మరో ఏడు ప్రాంతాల నుండి ఫైర్ ఇంజన్లను తెప్పించి మంటలు అదుపులోకి తీసుకువచ్చారు . సికింద్రాబాద్ లో అతి ప్రతిష్టాత్మకమైన ఎస్బిఐ శాఖ వంద సంవత్సరాలు పై



నుండి ఉంది . ఆ పక్కనే ఉన్న కాలు స్థలంలో ఎస్బిఐ అడ్మినిస్ట్రేషన్ జోనల్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు . ఐదవ అంతస్తులో రకరకాల లోన్లు హౌసింగ్, వాహనాలు, ఎడ్యుకేషన్ ఇతరుల సంబంధించిన లోన్లు అన్నీ కూడా ఇక్కడినుండే మంజూరు చేస్తారు . సాయంత్రం చెడురేగిన మంటల్లో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని ఫైర్ స్టేషన్ అధికారులు స్పష్టం చేశారు. ఆర్ఇసిపిసి బిల్డింగ్ చుట్టుపక్కల నివాసాలు ఉండే అపార్ట్మెంట్ ఉండడం తో



ముందుగా మంటలు బయటకి రాకుండా అదుపు చేయగలిగారు . మంటలు చెరువేగిన విషయం తెలుసుకున్న ఎస్బిఐ అధికారులు, పోలీసులు, ఫైర్ స్టేషన్ సంబంధించిన అధికారులు తరలివచ్చి ముందుగా మంటలు అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు కొనసాగించారు. ఆస్తి నష్టం కోట్లలో ఉంటుందని రుణాలకు సంబంధించి అన్ని డాక్యుమెంట్లు ఇక్కడే ఉంటాయని ఎస్బిఐ అధికారులు తెలిపారు . మహంకాళి పోలీసులు , నార్త్ జోన్ పోలీసులు భారీ ఎత్తున సిబ్బందిని మొహరించి ప్యాట్నీ సర్కిల్ నుండి టెలిఫోన్ బిల్డింగ్, సికింద్రాబాద్ జనరల్ పోస్ట్ ఆఫీస్ ప్రాంతాలకు మంటలు చిలరేయకుండా జాగ్రత్త పడ్డారు ఈ దారి గుండా వాహ నాలను నిలిపివేశారు . వెనుక భాగంలో శ్రీనాథ్ కాంప్లెక్స్ అపార్ట్మెంట్లో కూడా మంటలు వ్యాపించకుండా జాగ్రత్త పడ్డారు . నష్టానికి సంబంధించి ఇంకా అంచనా వేయవ లసి ఉంది . సికింద్రాబాద్ ప్రాంతంలో భారీ అగ్ని ప్రమాదంగా చెప్పుకోవచ్చు . సుమారు ఆదివారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో మంటలు చెలరేగి 5వ అంతస్తు పూర్తిగా దగ్ధమైనట్లు సమాచారం అందులో కోట్ల విలువైన కంప్యూటర్లు ఫర్నిచర్ అల్మారీలు రుణాలకు సంబంధించిన డాక్యుమెంట్లు ఉన్నట్లు సమాచారం .

# భర్త వేధింపులు తాళలేక భార్య ఆత్మహత్య

**జీడిమెట్ల-నవభూమి:** భర్త అనుమానంతో వేధింపులకు గురి చేస్తుండడంతో మనస్తాపం చెందిన భార్య ఐదంతస్తుల భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన హైదరాబాద్ సుభాష్‌నగర్‌లోని ఓ అపార్ట్మెంటులో ఆదివారం జరిగింది. శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరుకు చెందిన లక్ష్మి అలియాస్ పూజ (25)కు అదే జిల్లా సోంపేటకు చెందిన హరికృష్ణతో గత సంవత్సరం డిసెంబర్ 14న వివాహం జరిగింది. జీడిమెట్లలోని ఓ ప్రైవేట్ కంపెనీలో హరికృష్ణ పనిచేస్తున్నాడు. డిగ్రీ వరకు చదువుకున్న లక్ష్మి తన మేన బావను ప్రేమించింది. అయితే రెండు కుటుంబాల మధ్య వైరం ఉండటంతో వీరి ప్రేమను పెద్దలు అంగీకరించలేదు.ఆమె తల్లిదండ్రులు అకౌంటెంట్‌గా పనిచేస్తున్న హరికృష్ణతో వివాహం జరిపించారు. లక్ష్మి తన బావను ప్రేమించిన విషయం హరికృష్ణకు తెలియడంతో పెళ్లి అయినప్పటి నుంచి అనుమానంతో ఆమెను వేధింపులకు గురిచేస్తుండేవాడు. ఈ క్రమంలో ఆదివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో లక్ష్మి ఐదంతస్తుల భవనంపై నుంచి కిందపడి మృతి చెందింది. ఆమె భర్త పాత్రపై స్థానికంగా పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. **మిగతా 5లో**

# అంబేద్కర్ కార్మికుల హక్కుల ప్రధాత: డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



**కంటోన్మెంట్ , నవభూమి ప్రతినిధి, మే 4:** కార్మికుల హక్కుల ప్రధాత డాక్టర్ బి.అర్.అంబేద్కర్ అని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు.డిబిఎఫ్ అధ్వర్యంలో సితాఫల్ మండి అంబేద్కర్ విగ్రహానికి 19 వ వారం జ్ఞాన మాల వేశారు. ఈసందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనాన్ని సాధించి పెట్టారన్నారు.అదేవిధంగా 8 గంటల పని గంటల కొసం పొరాడి చట్టబద్ధం చెశారన్నారు. ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, తాడెం కృష్ణ, గణపతి సతీష్, గణపతి స్వాతి రాణి, చిత్ర, శారద, అదిత్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ నల్ల పోచమ్మ , మహంకాళి, ఎల్లమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠ

## హాజరైన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి , కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్ లో గత మూడు రోజులుగా కొనసాగుతున్న నల్ల పోచమ్మ , మహంకాళి, ఎల్లమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్టాపన ఆదివారం వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ లు హాజరై అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు పాండు రంగన్ , సత్యనారాయణ, సాధు పరమేష్ , శ్యామ్ గౌడ్, రాజా మల్లేష్ తోపాటు స్థానిక నాయకులు వెంకన్న, సిద్ధి రాములు, హేమంత్ పటేల్,కిట్టు,నర్సింగ్ ,లక్ష్మణ్ పాల్గొన్నారు.

# అల్వాల్ స్వచ్ఛ సర్వేక్షన్‌లో అందరూ సహకరించాలి

**అల్వాల్, నవభూమి ప్రతినిధి, మే 4 :** స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమానికి అల్వాల్ పుర ప్రజలందరూ సహకరించాలని సానిటరీ సూపర్వైజర్ చుత్తారి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఓల్డ్ వాళ్ళు చెత్త వేసే ప్రాంతంలో రకరకాల కలర్లతో సుందరంగా తీర్చిదిద్దారు . చెట్లు రంగులతో కలర్లు ముగ్గులు వేయడం జరిగింది. ప్రతి సెంటర్లో కూడా స్వచ్ఛ సర్వేక్షన్ కు సంబంధించి చెత్తగా కాకుండా శుభ్రంగా ఉంచుకోవడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇట్టి కార్యక్రమాన్ని అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, అల్వాల్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ మంజుల ఆదేశాల మేరకు నిర్వహించినట్లు అని చెప్పారు కార్యక్రమంలో జవాన్ చిత్తారి తో పాటు ఎస్ఎఫ్ఏలు వెంకటేష్ వెంకట్ రామ్ రెడ్డి భాస్కర్ విష్ణువర్ధన్ రెడ్డి స్వామి పాల్గొన్నారు



# ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

- జనగణన, కులగణనతో అన్ని వర్గాలకు న్యాయం
- బీజేపీ శేరిలింగంపల్లి ఇంచార్జి రవికుమార్ యాదవ్





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మే 4:** ప్రధాని నరేంద్ర మోదీ జనగణనతో పాటు కులగణన చేయాలని తలపెట్టడం చారిత్రాత్మక నిర్ణయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ ఎం.రవికుమార్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోని మసీదుబండలో గల పార్టీ కార్యాలయంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులతో కలిసి శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ కర్చర్ల ఎల్లేష్, మాదాపూర్ డివిజన్ బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ గంగల రాధాకృష్ణ యాదవ్, నాయకులు సోమయ్య యాదవ్, శ్రీనివాస్, అరవింద్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు

# క్రీడాకారులకు అన్ని సదుపాయాలు కల్పిస్తాం

- పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మే 4:** చందానగర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ స్టేడియంలో అథ్లెటిక్స్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ ఎంవి ప్రసాద్ (ఎన్ఐఎస్) ఆధ్వర్యంలో ముద్దనాస్ తెలంగాణ ఓపెన్ ప్రైజ్ మనీ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ముగింపు వేడుకలు జరిగాయి. మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ డివిజన్ సీనియర్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డిలతో కలిసి పిఏసి చైర్మన్ గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందని, క్రీడాకారులకు తగిన సదుపాయాలు ఉన్నాయని, అన్ని క్రీడలను ప్రభుత్వం ఎప్పుడూ ప్రోత్సహిస్తుందని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో గచ్చిబౌలి, పీజేఆర్ స్టేడియాలు అందుబాటులో ఉన్నాయని, రానున్న కాలంలో మరిన్ని సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. క్రీడల్లో గెలుపు ఓటములు సర్వ సాధారణమని, ఓటమి గెలుపుకు నాంది అన్న విషయం మర్చిపోవద్దని, గెలిచేందుకు ప్రయత్నించాలని క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిట్ల శ్రీకాంత్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, నరేందర్ బల్లా, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు

## 139వ మేడే సందర్భంగా

# ఐయఫ్‌టియు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

**గుండాల మే 4 నవభూమి:** గుండాల మండలం శెట్టిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అల్లూరి సీతారామరాజు సెంటర్ లోని ఐ యఫ్ టి యు జెండా ను హమాలి మేస్త్రి ఇరప రాజేష్ జెండా ఏగురవేయడం జరిగింది. తప్పెట్ల రాములు అధ్యక్షత వహించగా జిల్లా నాయకులు బచ్చల సారయ్య ఇర్పా రాజేష్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమొడి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాచుటకై నలబై నాలుగు చట్టాలను రద్దుచేసి నాలుగు లేబరు కోడులు అమలుకై పూనుకున్నది, అదేవిధంగా అనేక ప్రభత్వ రంగ సంస్థలను కారుచౌకగా ప్రయివేటు సంస్థలకు కట్టుబెట్టింది. ఎనిమిది గంటల పనిదినమును పన్నేండుగంటల పని అమలుకుపూనుకున్నది. ఎండ్ల తరబడి ప్రయివేటు రంగంలొ పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మీకలను పర్మీనెంటు చెయడంలేదు. హమాలీ మోటారు రంగ సంక్షేమ బొర్డు ఏర్పాటుకై, సమానపనికి సమాన వేతనంకై సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ప్రతి కార్మికుడికి నెలకు 26 వేల రూపాయల అమలకై కార్మీకలొకం 139 మేడే స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. శ్రమకు గురవుతున్న కార్మికులకు శ్రమకు తగ్గ ఫలితాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించడంలో పూర్తిగా విపలమయ్యాయి, కార్మికులకు అందించాల్సిన సదుపాయాలను కూడా పూర్తిగా అందించడంలో దూరంగా ఉన్నాయి రెక్కల కష్టాన్ని నమ్ముకుని జీవిస్తున్న కార్మికులు ఏ దేశంలో ఎందరో ఉన్నారు, ముఖ్యంగా విద్యా ఉద్యోగ



అవకాశాలు లేక ఉన్నత చదువులు చదివి భుజాన బస్తా వేసుకొని రోజు వెళ్లగొచ్చుకుంటున్న కార్మికులు ఎందరో ఒకవైపు ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ నిరుద్యోగులను పెంచే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేడు కనబడుతున్నాయి, అది నా తన పరికరాలు తీసుకొని వచ్చి కంపెనీలలో నుండి కార్మికులను తొలగించే విధానాన్ని ప్రభుత్వం తీసుకొస్తుంది వారిని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగాం వాసు కల్తీ సారయ్య, ఎర్రిపోతుల నరసింహారావు, ఇరప కృష్ణ, కృష్ణ, తప్పెట్ల పెంటయ్య, ఏర్ప మల్లికాంబ, కల్తి జోగయ్య, పెంటి రాజేష్, ఇరుప లక్ష్మయ్య, తప్పెట్ల వెంకయ్య, ఇరప భాస్కర్, తప్పెట్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# మల్కాజిగిరి నియోజకవర్గం అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తా

## శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి







**అల్వాల్ , నవభూమి ప్రతినిధి, మే 4:** వేసవి కాలంలో ప్రజల దాహార్తిది తీర్చుడానికి మల్కాజ్గిరి నియోజకవర్గంలో దాదాపు 20 చలివేంద్రాలను ఏర్పాటుచేసి మల్కాజ్ గిరి నియోజకవర్గన్నీ అన్ని రంగాల్లో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి తెలిపారు .వెంకటాపురం డివిజన్ లో ఆదివారం వెంకటాపురం డివిజన్ వెస్ట్ వెంకటపురం మెయిన్ రోడ్ లో చలివేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ , మాజీ ఎంబిసీ చైర్మన్ నందికంటి శ్రీధర్ తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో నిర్వాహకులు శ్రీనివాసులు , బి ఆర్ ఎస్ నాయకులు జెఏసి వెంకన్న, మేకల రాము యాదవ్, హేమంత్ పటేల్, అల్వాల్ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ డోలి రమేష్, పవన్ , సురేష్ , శరణ్ గిరి, , స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్లలో పేదలకు దక్కని చోటు

**కారేపల్లి, నవభూమి, మే4 :** ఇందిరమ్మ ఇండ్ల తొలి జాబితాపై కారేపల్లి మండలంలో అగ్రహావేషాలు వ్యక్తం అవుతున్నాయి. ఇండ్ల మంజూరు జాబితాలో అసల్కైన నిరుపేదలను విస్మరించి పెద్దలు, గ్రామానికి చుట్టచూపుగా వచ్చే పోయే వారికి ఇండ్లు మంజూరైనాయని జాబితాలో పేర్లు లేని వారు ఆరోపణలు, నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. లబ్ధిదారుల ఎంపిక పక్రియ ఇందిరమ్మ కమిటీ చేతికి ఇవ్వటంతో ఆరోపణల జోరు పెరిగింది. కొన్ని గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇండ్ల మంజూరు పైకం డిమాండ్ చేస్తున్నారనే అరోపణలు వినవస్తున్నాయి. ఇందిరమ్మ ప్రజాపాలన గ్రామసభల సందర్భంగా మండలంలో ఇందిరమ్మ ఇండ్ల జాబితా పై కూడా అనేక ఆరోపణలు వచ్చాయి. రేకుల ఇండ్లు, కిరాయికి ఉంటున్న వారికి ఇండ్లు రాలేదని, పక్కా ఇండ్లు ఉన్నవారు గొడ్ల కొట్టం వద్ద దిగిన వారికి ఇండ్లు మంజూరైనాయని విమర్శలు ఉన్నాయి. అట్టి జాబితా మానవ నిమిత్తం లేకుండా సాఫ్ట్‌వేర్ ద్వారా జరిగిందని అధికారులు సర్దిచెప్పారు. తీరా తుది జాబితాలో సైతం అర్హులను విస్మరించారని అగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. భాగ్యనగర్‌తండా, పాటిమీదిగుంపు పంచాయతీలో ఇండ్లు ఉన్నవారికి, డబ్బులు ఇచ్చిన వారికే జాబితాలో చోటుదక్కిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇండ్లు కాలి తడికలు కట్టుకొని రేకుల నీడలో ఉంటున్న తమకు అన్యాయం జరిగిందంటూ బాగ్యనగర్‌తండా కు చెందిన బాధితులు ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. తమకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ న్యాయం చేయకపోతే పురుగుమందు త్రాగి చస్తామంటూ బానోత్ నందిని, గుగులోత్ సునిత, గుగులోక్ కైకా, బానోత్ కాంతి, గుగులోత్ లలిత, పార్వతి ఆవేదన వ్యక్తం చేశారు

# అనుమానాస్పద స్థితిలో వృద్ధ దంపతుల హత్య

■ సంఘటన స్థలాన్ని పరిశీలించిన బాలనగర్ డిసిపి సురేష్





**అల్వాల్, నవభూమి ప్రతినిధి, మే 4:** అనుమానాస్పద స్థితిలో వృద్ధ దంపతులను హత్య చేసి న సంఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సూర్య నగర్‌లో ఆదివారం జరిగింది . బాలనగర్ జోన్ డిసిపి సురేష్ కథనం ప్రకారం ఆదివారం ఉదయం తెల్లవారుజామున 100 నెంబర్కు ఫోన్ వచ్చింది. సూర్య నగర్‌లో ఒక ఇంట్లో హత్య జరిగినట్లు సమాచారం అందించారు . పూర్వం ఖమ్మం జిల్లా ఇల్లందు ప్రాంతానికి చెందిన కనకయ్య 70 సంవత్సరాలు, రాజమ్మ 60 సంవత్సరాలు గత మూడు సంవత్సరాల క్రితం అల్వాల్ ప్రాంతానికి వచ్చి భవన నిర్మాణంలో వాచ్మెన్‌గా పనిచేస్తున్నారు . వీరు ఆర్థిక పరిస్థితి బాగానే ఉండటంతో కొంతమందికి వడ్డీ వ్యాపారం కింద డబ్బులు ఇచ్చినట్లుగా కూడా సమాచారం ఉంది. ఇక్కడ పనులు పూర్తిచేసుకుని తమ సొంత గ్రామానికి వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు కూడా తెలిసింది. అనుకోకుండా ఆదివారం రాత్రి కొంతమంది గుర్తు తెలియని దుండగులు ఉద్దేశపూర్వకంగానే తల భాగం పైన ఇద్దరిని కొట్టి హత్య చేసినట్లు ఆయన వివరించారు. అయితే పాత కక్షలు వల్ల చంపారా లేదా వారి దగ్గర ఉన్న లక్ష రూపాయలు బంగారు వెండి నగలు దోచుకోవడానికి హత్య చేశారా అనే కోణంపైన దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వారు నివాసం ఉంటున్న ప్రాంతంలో సీసీ కెమెరాలు లేనందున వెంటనే గుర్తించలేకపోయామని . సూర్య నగర్ పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాలు ఆధారంగా హత్యలకు సంబంధించిన నిందితులను త్వరలో గుర్తించి అరెస్ట్ చేస్తామని చెప్పారు. కనకయ్య రాజమ్మ ల మృతదేహాలను గాంధీ హాస్పిటల్ కు శవ పరీక్షల నిమిత్తం పంపించి అనంతరం మృతదేహాలను వారి బంధువులకు అప్పగించనున్నారు . కేసును పెట్ బషీరాబాద్ ఏసిపి రాములు , అల్వాల్ సీఐ రాహుల్ దేవ్ తో పాటు ప్రత్యేక బృందాల ద్వారా దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

# నేడు విబిఆర్ గార్డెన్‌లో జిల్లా విస్తృత స్థాయి కార్యవర్గం సమావేశం

■ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని బండి రమేష్ పిలుపు



**కూకట్‌పల్లి, మే 04, (నవభూమి ప్రతినిధి) :** అల్వాల్ సర్కిల్ వి బి ఆర్ గార్డెన్ లో సోమవారం నిర్వహించే జిల్లా విస్తృత స్థాయి కార్యవర్గం సమావేశానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పిలుపునిచ్చారు. అల్వాల్ సర్కిల్ ఈ సేవ కేంద్రం రాజీవ్ గాంధీ విగ్రహం నుండి అల్వాల్ సర్కిల్ ఇందిరా గాంధీ విగ్రహం వరకు సంవిధాన్ బచావో పాదయాత్ర కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అధ్యక్షతన సంవిధాన్ బచావో సభ, జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ర్యాలీ” మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా విస్తృత స్థాయి కార్యవర్గం సమావేశం మల్కాజ్గిరి మాజీ శాసన సభ్యులు మల్కాజ్గిరి ఇన్చార్జ మైనంపల్లి హనుమంత్ రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పార్టీ అబ్జర్వర్లుగా నియమించబడ్డ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్ పేట్ మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుర్గం భాస్కర్ , జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాష్ట్ర కో ఆర్డినేటర్లు తెలంగాణ రాష్ట్ర మహిళ సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ బండారు శోభా రాణి, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎం.ఎ.ఫహీం, ఉజ్మా షాకీర్, మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ మాజీ శాసన సభ్యులు కూన శ్రీశైలం గౌడ్, మేడ్చల్ మాజీ శాసన సభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ఇన్చార్జ్ కోలాన్ హనుమంత్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నర్సారెడ్డి భూపతి రెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ సొంటి రెడ్డి పున్నారెడ్డి , టి పి సి సి స్పోక్స్ పర్సన్ సత్యం శ్రీరంగం లు హాజరవుతారన్నారు. మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలోని ప్రజా ప్రతినిధులు అనుబంధ సంస్థల చైర్మన్లు కార్పొరేషన్ అధ్యక్షులు ఏ బ్లాక్, బి బ్లాక్ డివిజన్ మండల మున్సిపల్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థల అధ్యక్షులు ఉపాధ్యక్షులు, మహిళ అధ్యక్షురాలు, ఉపాధ్యక్షురాలు యువజన విభాగం, ఎన్ఎస్యుఐ అధ్యక్షులు ఉపాధ్యక్షులు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# నీట్ - 2025 మొదటి దశ పరీక్షలు విజయవంతం




**కూకట్‌పల్లి, మే 4, నవభూమి ప్రతినిధి :** నేడు దేశవ్యాప్తంగా నేషనల్ ఎలిజిబిలిటీ కం ఎంట్రెన్స్ టెస్ట్ (నీట్ యూ జీ -2005) పరీక్ష లు నిర్వహించారు. తెలంగాణలోని 190 క్షేంద్రాల్లో నీట్ పరీక్ష నిర్వహించగా...హైదరాబాద్ లో అత్యధికంగా 62 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. తెలంగాణలోని ప్రొఫెషనల్ కోర్సులలో ప్రవేశానికి నిర్వహిస్తున్న టీ.జి. నీట్ యూ జీ - 2025 పరీక్ష మొదటి దశ విజయవంతంగా జరిగింది. జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో, తెలంగాణ ఉన్నత విద్యామండలి పర్యవేక్షణలో ఆదివారం ఇంజినీరింగ్ స్ట్రీమ్ పరీక్ష రెండు సెషన్లలో నిర్వహించబడింది. మొదటి సెషన్ ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, రెండవ సెషన్ మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 6 గంటల వరకు జరిగింది. ఈ పరీక్షల నిర్వహణకు ముందు జరిగిన ఏర్పాట్ల సమీక్ష సమావేశంలో చైర్మన్, తెలంగాణ ఉన్నత విద్యామండలి, వి. బాలకిషన్ రెడ్డి, జె ఎన్ టి యు హెచ్ ఉపకులపతి, తెలంగాణ ఈఫ్ సెట్ -2025 చైర్మన్ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి, జె ఎన్ టి యు హెచ్ రెక్టర్ ప్రొఫెసర్ కె. విజయకుమార్ రెడ్డి, తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యదర్శి, శ్రీ రామ్ వెంకటేష్ లు పాల్గొన్నారు. కాగా మొత్తం 36,172 మంది విద్యార్థులు ఉదయం సెషన్‌కు రిజిస్టర్ చేసుకోగా, 34,116 మంది (94.32 శాతం) హాజరయ్యారు. మధ్యాహ్నం సెషన్‌కు 36,173 మంది రిజిస్టర్ చేసుకోగా, 34,189(94.52 శాతం) మంది హాజరయ్యారు. జోన్ వారీగా హాజరు చూడగా హైదరాబాద్ జోన్‌లో 10,209 మందికి పరీక్ష నిర్వహించగా, 9,576 మంది హాజరయ్యారు.(93.8 శాతం) వరంగల్ జోన్‌లో హాజరు శాతం అత్యధికంగా 97.5శాతం నమోదైంది. నల్గొండ జోన్‌లో చూస్తే 98.4 శాతం, ఆదిలాబాద్‌లో 98శాతం, నర్సంపేటలో 97.2 శాతం హాజరు నమోదయ్యాయి. ఐతే ఖమ్మం మరియు హైదరాబాద్ లో తక్కువ హాజరు శాతం (92.1 శాతం) నమోదయినట్టుగా అధికారులు తెలియజేశారు. ఈసారి పరీక్షలకు విద్యార్థుల నుండి మంచి స్పందన లభించిందని, ప్రశాంత వాతావరణంలో, కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య విజయవంతంగా పరీక్షలు నిర్వహించినట్లు కన్వీనర్ డా. బీ డీన్ కుమార్ తెలిపారు

# ఆంజనేయ స్వామి దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - మే 4:(నవభూమి ప్రతినిధి)** కొంపల్లి మున్సిపాలిటీ పరిధి జయభేరిలో నిర్వహించిన సంజీవని ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యేకెపి.వివేకానంద్ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.ఆయువును, ఆరోగ్యాన్ని పెంపొందించే సంజీవని ఆంజనేయ స్వామి దయతోప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కిరణ్, చింతల దేవేందర్, లక్ష్మణ్, జీవన్ రెడ్డి, జయభేరి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జీవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వినోద్ రెడ్డి, ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు గిరిబాబు, వాసుదేవ రెడ్డి, సాగర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, మన్మోహన్ పాండే, శేఖర్, సీతారామ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఔటర్ రింగ్ రోడ్‌పై ఘోర రోడ్డు ప్రమాదం : ఇద్దరి మృతి





**మేడ్చల్ - మే4:(నవభూమి ప్రతినిధి )** కీసర పోలీస్ స్టేషన్ పరిధి ఔటర్ రింగ్ రోడ్డు పై ఘోర ప్రమాదం జరిగింది.ముందు వెళ్తున్న కంటైనర్‌ను ఢీకొట్టిన కారు , కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి , మరొకరి పరిస్థితి విషమం.మృతులు బోడుప్పల్ ,మేడిపల్లికి వారు అంటున్నారు.ఈ కేసును కీసర పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

# అంచలంచెలుగా కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి

- కంటోన్మెంట్ బోర్డ్ సివిల్ నామినేటర్ సభ్యురాలు భాను కానర్మదా









**కంటోన్మెంట్ ,నవభూమి ప్రతినిధి, మే 4:** కంటోన్మెంట్ ప్రాంతంలో ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పనకు తమ వంతు కృషి చేస్తున్నామని కంటోన్మెంట్ బోర్డ్ సివిల్ నామినేటర్ సభ్యురాలు భానుకా నర్మదా తెలిపారు ఆదివారం బోయిన్పల్లి ఆరో వార్డు అమర్దీప్ కాలనీలో 25 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా వేయనున్న సిమెంట్ రోడ్డు పనులను కాలనీవాసులతో కలిపి ఆమె పనులు ప్రారంభించారు. అంచులంచులు గా రాబోయే కొత్త బడ్జెట్లో ప్రజల అవసరాల మేరకు అత్యవసర పనులను చేపడతామని ఆమె హామీ ఇచ్చారు కార్యక్రమంలో జిహెచ్ఎంసి కార్పొరేటర్ సుచిత్ర, బిజెపి తెలంగాణ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు బానుకా మల్లికార్జున్ , కంటోన్మెంట్ వార్డ్ నెంబర్ 6 అధ్యక్షులు ప్రతి జైన్ ఇతర కాలనీవాసులు నాయకులు పాల్గొన్నారు

# బౌద్ధుల విశ్వాసాలను కాలరాస్తున్నారు

- 1949 నాటి బుద్ధగయ ఆలయ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి
- బౌద్ధ ఉపాసకులు తల్లమల్ల హసేన్







**కంటోన్మెంట్ , నవభూమి ప్రతినిధి, మే 4:** క్రీస్తుపూర్వం మూడవ శతాబ్దంలో అశోక చక్రవర్తి నిర్మించిన మహా బోధి ఆలయం 2500 సంవత్సరాల క్రితం భగవాన్ బుద్ధుడు జ్ఞానోదయం పొందిన ప్రదేశానికి గుర్తుగా అత్యంత పవిత్రమైన బౌద్ధ ప్రదేశంగా నేడు బాసిల్లుతుంది. యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తింపు పొందిన బీహార్‌లోని బుద్ధగయలోని మహాబోధి మహా విహారం ప్రపంచవ్యాప్తంగా ఒక బిలియన్ మందికి పైగా బౌద్ధులకు ఆధ్యాత్మిక సాంస్కృతిక చిహ్నంగా నిలుస్తుంది . అయితే 1949 నాటి బుద్ధగయ ఆలయ చట్టం ప్రకారం దాని పాలన నిర్వహణలో బౌద్ధుల హక్కులు మరియు గౌరవాన్ని కాలరాశి వారి పవిత్ర వారసత్వంపై వారికి గల స్వయం ప్రతిపత్తిని నిరాకరిస్తుంది కనుక వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం జరిగిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు, లౌకిక సూత్రాలు అన్ని మతాలకు సమాన హక్కులు హామీ ఇస్తున్నప్పటికీ బీహార్ ప్రభుత్వం బుద్ధగయ ఆలయ నిర్వహణ కమిటీ బౌద్ధుల విశ్వాసాలను కాలరస్తున్నాయి అని ఆందోళన వ్యక్తం చేశారు.

1949 చట్టం ప్రకారం 9 మంది కమిటీ సభ్యులు నలుగురు మాత్రమే బౌద్ధులుగా కాగా జిల్లా మెజిస్ట్రేట్ చైర్మన్ సహా మెజారిటీ బ్రాహ్మణులు ఉన్నారు. ఈ నిర్మాణం మత స్వేచ్ఛ స్వయం ప్రతిపత్తికి హామీ ఇచ్చే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 26 అలాగే మైనార్టీ హక్కులను రక్షించే ఆర్టికల్ 29 ని విస్మరిస్తుంది. ఆలయ పరిపాలనలో బుద్ధులు గాని వారు సభ్యులుగా ఉండి బౌద్ధ సంప్రదాయాల, సమగ్రత ప్రామాణికతకు తూట్లు పొడుస్తున్నారు. ఈ ప్రజాస్వామిక విధానాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఆందోళనలు దారితీసి ఫిబ్రవరి 12 నుండి నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న బౌద్ధ బిక్షులకు మద్దతిస్తున్న 500 పైకి పైగా సంస్థలు భారత్ అమెరికా కెనడా బంగ్లాదేశ్ థాయిలాండ్ లావోస్ శ్రీలంక తైవాన్లలో బౌద్ధ సమాజాలు ఆలయం సరియైన నియంత్రణను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సంఘీభావం ప్రకటించాయి.

చారిత్రాత్మకంగా శ్రీలంక సంస్కర్త అణగారిన దమ్మపాల జపాన్ సన్యాసి బిక్కు కోజుంతో కలిసి 1891లో ఆలయ పునరుద్ధరణ కోసం ప్రపంచవ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభించారు. 1942 లో రాహుల్ సంస్కృత్ కాంగ్రెస్ పార్టీని ఆలయాన్ని బౌద్ధులకు తిరిగి ఇవ్వాలని కోరారు తన విజ్ఞప్తిని విస్మరించినందుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పదవికి రాజీనామా చేశారు స్వాతంత్రం సిద్ధించిన తర్వాత బుద్ధ గయ ఆలయాన్ని బదిలీ చేస్తామని మాత్మ గాంధీజీ హామీ ఇచ్చారు కాని అయినప్పటికీ 1949 చట్టం ఈ హామీని మోసం చేసి ఆలయాన్ని బ్రాహ్మణ హిందువుల నియంత్రణలోని ఉంచిందని గుర్తు చేశారు . ఈరోజు హైదరాబాద్ కేంద్రంలో బౌద్ధ సంఘాల ఆధ్వర్యంలో భారతీయ బౌద్ధ మహాసభ తెలంగాణ శాఖ నుండి బుద్ధగయ మహా బోధి మహావీర ఆలయాన్ని బుద్ధిష్ సంఘాలకు అప్పగించాలని కోరుతూ ఇందిరా పార్క్ నుండి ట్యాంక్ బండు అంబేద్కర్ విగ్రహం వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీలో బౌద్ధ సంఘాలు అంబేద్కర్ సంఘాలు సమత సైనిక్ సభ్యులు పాల్గొన్నారు బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా తెలంగాణ శాఖ అధ్యక్షులు పరంధాములు సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రవీందర్ బౌద్ధ ఉపాసకులు గడ్డం శంకర్ డాక్టర్ వెంకటేశ్వర్లు అంబేద్కర్ డాక్టర్ యాదయ్య పాల్గొన్నారు

# ఇష్టం లేని పెళ్లి..భర్త వేధింపులతో భవనం నుంచి దూకి మహిళ ఆత్మహత్య





**కుత్బుల్లాపూర్ - మే 4:(నవభూమి ప్రతినిధి** సుభాష్ నగర్‌లో ఓ భవనం పై నుండి దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జీడిమెట్ల పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. గత సంవత్సరం డిసెంబర్ నెలలోలక్ష్మి25సంవత్సరాలు హరికృష్ణ. వివాహం చేసుకొని శ్రీకాకుళం నుండి బతుకుతెరువు కోసం హైదరాబాదుకు వచ్చి ఇక్కడ ఓ ప్రైవేట్కంపెనీలుతన భర్తహరి కృష్ణజాబ్చేసు కుంటూ కుటుంబాన్ని సాగిస్తున్నారు. ఇష్టం లేని పెళ్లి చేశారని మనస్థాపంతో ఆత్మహత్య చేసుకుందని, సమాచారం దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని జీడిమెట్ల సిఐ వెల్లడించారు

# ఎస్ఎస్‌సిలో క్లాస్ ఫస్ట్ వచ్చిన డింపుల్‌ను సన్మానించి కొలను శ్రీనివాస్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - మే 4:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ నివాసులు నరసింహ యాదవ్ కుమార్ కుమార్తె డింపుల్ యాదవ్ ఎస్ ఎస్ సి ఎగ్జామినేషన్లో క్లాస్ ఫస్ట్ వచ్చినందున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ని కుటుంబ సభ్యులతో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఆశీర్వాదం తీసుకోవడం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు సుధారాణి, హేమంత్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మేకల రమేష్ నూతన గృహప్రవేశానికి హాజరైన నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

**కూకట్‌పల్లి, మే 4, (నవభూమి ప్రతినిధి) :** కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త, డివిజన్ అధ్యక్షుడు మేకల రమేష్ నూతన గృహప్రవేశం ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ హాజరై, మేకల రమేష్ దంపతులను శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సుదర్శన్, బాబురావు తదితరులు పాల్గొన్నారు. గృహప్రవేశ వేడుకకు హాజరైన నాయకులు, కార్యకర్తలు రమేష్ కుటుంబాన్ని అభినందించారు



# ఆధునిక భారతదేశ పితామహుడు
# విశ్వరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

- బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ బొక్క విష్ణువర్ధన్ రెడ్డి
- రాజ్యాంగ పీఠిక ప్రమాణం
- ఘనంగా రాంపల్లి చౌరస్తాలో 212 వ అంబేద్కర్‌కు నిత్యమాల కార్యక్రమం



**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, మే 4:** ఆధునిక భారతదేశ పితామహుడు, తత్వవేత్త, సామాజిక సంస్కర్త, ఆర్థికవేత్త మరియు న్యాయవాది, మహిళా హక్కుల ప్రధాత, విద్య మరియు జ్ఞాన ప్రచారకర్త, మేధావి మరియు పండితుడు, దార్శనిక నాయకులు డా బాబాసాహెబ్ అంబేద్కర్ అని టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మరియు చైర్మన్, శుభమస్తు ఇన్ఫ్రా గ్రూప్ డాక్టర్ బొక్క విష్ణువర్ధన్ రెడ్డి కొని ఆడారు . ఆదివారం రాంపల్లి చౌరస్తాలో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి 212వ వారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ రోజు ముఖ్యఅతిథిగ బొక్కా విష్ణు వర్ధన్ రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మరియు చైర్మన్, శుభమస్తు ఇన్ఫ్రా (గ్రూప్) విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు, బొక్కా విష్ణు వర్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూ డా.బాబాసాహెబ్ అంబెడ్కర్ లాంటి మహనీయుడిని ప్రతినిత్యం స్మరించుకోవడం చాలా గొప్ప నిర్ణయం. ప్రపంచంలో ఉన్న 60 దేశాల రాజ్యగాంలను చదివి భారత దేశం లో ఉన్న మతాలు, వర్ణ వ్యవస్థ, కుల వ్యవస్థ, అనుగుణంగా సబండా వర్గాలకు న్యాయం చేసే దిషాగా భారత రాజ్యాంగం వ్రాసిన గొప్ప వ్యక్తి డా బాబాసాహెబ్ అంబేద్కర్ వివరించారు. ప్రజాస్వామ్యంలో

ప్రపంచంలోనే అగ్రదేశంగా భారతదేశాన్ని నిలబెట్టిన ఘనత కూడా ఆయకె దక్కుతుందని చెప్పారు .భారత దేశంలో ఆర్థిక వ్యవస్థ ఆయన రూపోందించిన థీసిస్ "రూపాయి సమస్య మరియు దాని మూలం" లో నుండి వచ్చిందే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. ఈరోజు భారత దేశ ప్రజలు అందరూ సుఖ శాంతులతో ఉన్నారు అంటే డా.బాబాసాహెబ్ అంబెడ్కర్ అందించిన భారత రాజ్యాంగం వల్లే అని తెలియజేసారు. ప్రపంచం మొత్తం భారత దేశం వైపు చూస్తుంది అంటే భారత దేశం యొక్క ప్రజాస్వామిక విలువలవల్లే ఆ ప్రజాస్వామిక విలువలు అందించింది భారత రాజ్యాంగం అని తెలియజేసారు. ప్రతివారం ఇలా భారత రాజ్యాంగ పీఠిక పై ప్రమాణ స్వీకారం చేయించటం భారత రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజలలోకి తీసుకెళ్లడమే అని తెలియజేసారు. ఈ విధమైన కార్యక్రమాలతో ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

**మే 6 వ తేదీన సాహు మహారాజ్ 103వ వర్ధంతి**

మే 6వ తారీఖున ఛత్రపతి సాహు మహారాజ్ 103 వర్ధంతిని పురస్కరించుకొని ఈరోజు ఆయన చిత్రపటానికి మహేందర్ నాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఛత్రపతి సాహు మహారాజ్ గారి జీవిత చరిత్రని తెలుసుకోవటం జరిగింది. సాహూ మహారాజ్ జూన్ 26 వ తేదీన 1874 న ఘాట్గే కుటుంబంలో జన్మించాడు. సాహూ మహారాజ్ అసలు పేరు యశ్వంత్ రావు ఘాట్గే. సాహూ తల్లిదండ్రులు రాధాబాయి-జయసింగ్ ఆబాసాహెబ్ ఘాట్గేలు. సాహూ తండ్రి జయసింగ్ ఆబాసాహెబ్ ఘాట్గే కాగల్ సంస్థానానికి అధిపతి. సాహూ తల్లి రాధాబాయి ముధోల్ మహారాజ్ తనయ. 1894 నుండి 1922 వరకు ఛత్రపతి సాహూ కొల్హాపూర్ సింహాసనాన్ని 28 సంవత్సరాలు పరిపాలించారు. అతను విద్యావంతులైన విద్యార్థులకు తగిన ఉపాధిని కూడా కల్పించాడు, చరిత్రలో మొట్టమొదటి ధృవీకృత చర్య బలహీన వర్గాలకు 50 శాతం రిజర్వేషన్ కార్యక్రమాలను సృష్టించాడు, ఉపాధి కల్పించడానికి 1906 లో సాహూ ఛత్రపతి వీవింగ్ మరియు స్పిన్నింగ్ మిల్లును ప్రారంభించాడు, వివిధ జాతులు మరియు మతాల కోసం అతను హాస్టళ్లను స్థాపించాడు, వెనుకబడిన కులాల నుండి పేద మరియు ప్రతిభావంతులైన విద్యార్థుల కోసం షాహు అనేక స్కాలర్షిప్లను ప్రవేశపెట్టాడు, తన రాష్ట్రంలో అందరికీ తప్పనిసరి ఉచిత ప్రాథమిక విద్యను ప్రారంభించాడు, జ్యోతిబా ఫులే రచనల ద్వారా షాహు ప్రభావితమయ్యాడు మరియు ఫులే చేత ఏర్పడిన సత్య షోధక్ సమాజ్ ను దీర్ఘకాలంగా



పోషించాడు, అంటరాని కులాల కోసం ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్ల వ్యవస్థను ప్రవేశపెట్టాడు బహుశా మొదటిది అందుకే అతని భారతదేశ రిజర్వేషన్లు పితామహుడు కీర్తించారు, అతను కులాంతర వివాహం చట్టబద్ధం చేశాడు మరియు మహిళలకు విద్యను అందించడానికి పాఠశాలలను స్థాపించాడు, మహిళల విద్య అనే అంశంపై కూడా గట్టిగా మాట్లాడాడు,1917 లో వితంతు పునర్వివాహాన్ని చట్టబద్ధం చేశాడు మరియు బాల్యవివాహాలను ఆపే ప్రయత్నాలు చేశాడు, వ్యాయామశాలలు మరియు కుస్తీ పిచ్లను ఏర్పాటు చేశాడు, యువతలో ఆరోగ్య స్పృహ యొక్క ప్రాముఖ్యతను ఎత్తి చూపాడు. యువకుడైన అంబేద్కర్ యొక్క గొప్ప తెలివితేటలు మరియు అంటరానితనం గురించి అతని విప్లవాత్మక ఆలోచనలతో మహారాజు బాగా ఆకట్టుకున్నాడు. 1920 మార్చి మధ్య కాలంలో అంటరానివారి శ్రేయస్సు కోసం వారు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు మరియు సమాజంలోని వేరుచేయబడిన విభాగాల మెరుగుదల కోసం పనిచేసే నాయకుడు అంబేద్కర్ అని షాహు అంబేద్కర్ను చైర్మన్గా చేశారు. అతను అంబేద్కర్కు 2,500 రూపాయలు, 1921 జనవరి 31 న తన వార్తాపత్రిక ' ము క్ నాయక్, ను ప్రారంభించినప్పుడు సహకారం అందించారు. సాహూ మహారాజ్ 1922 మే 6 న ముంబైలో నిర్యాణం చెందారు అని వివరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమ నిర్వాహకులు ఎం.అరుణ్ కుమార్. మాట్లాడుతూ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు . కార్యక్రమంలో గంగారాం ఆంజనేయులు, మేకల దాస్ అద్యక్షులు, అంబేద్కర్ యువజన సంఘం, ఘట్కేసర్ మున్సిపాలిటీ, ఎస్. బాల్ రెడ్డి, కె ఉపేందర్ రెడ్డి, కె నర్సింగ్ రావు, బండారి రాందాస్ అద్యక్షులు, అంబేద్కర్ యువజన సంఘం, ఇ డబ్లు ఎస్ కాలనీ తోక బాలయ్య, చంద్ర మోహన్, గంగారాం ఆంజనేయులు, సి ఆనంద్, సి నిఖిల్, ఎం భరత్, జె అఖిల్, బి యాకేష్, ఏ లలిత్, నాగ సాయి పాల్గొన్నారు



# అభివృద్ధికి ఎన్ని నిధులనైనా కేటాయిస్తాం, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తాం: ఎంపీ, ఎమ్మెల్యే





**కుత్బుల్లాపూర్- మే 4:(నవభూమి-ప్రతినిధి)** గాజుల రామారం డివిజన్ ఉషోదయ కాలనీ ఫేజ్ -1 లో 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును మాల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ ,బిఆర్ఎస్ పార్టీ విఫ్ ఎమ్మెల్యే వివేకానంద్ గారితోకలిసిప్రారంభించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మౌలిక వసతులకల్పనేధ్యేయంగాకుత్బుల్లాపూర్ ను అభివృద్ధి పరుస్తున్నామని, అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, ఇబ్రహీం ఖాన్, తెలంగాణ సాయి, చెట్ల వెంకటేష్, సుంకరి చందు, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, ఆంజనేయులు, రాములు గౌడ్, వహీద్, దూలప్ప, బోయిని మహేష్, శివ నాయక్, ప్రసాద్, ఉషోదయ కాలనీ - 1 వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.వి.ఎస్ సురేంద్రనాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సతీష్ బాబు, కోశాధికారి నరసింహ రెడ్డి, కార్యనిర్వహక కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, సలహాదారు బాల్ రెడ్డి, గురుప్రసాద్ రావు, కాలనీ వాసులు రసూల్ తదితరులు పాల్గొన్నారు

# ఎస్సెస్సీలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ టాపర్ డి.శరణ్యకి అభినందనలు తెలిపిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - మే 4:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలో జీడిమెట్ల గ్రామం జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలజడ్ పిహెచ్ స్కూల్ లో 10 వ తరగతి చదివి %యాజ% ఫలితాలలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ టాపర్ గా టాప్ మార్స్ సాధించిన డి.శరణ్య కి శుభాకాంక్షలు తెలియజేసి శరణ్య కి వారి తండ్రి రాములు గౌడ్ కి రూలు 10,000 బతుమతిగా చెక్కును అందజేసిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో 132 జీడిమెట్ల డివిజన్ బీజేపీ అధ్యక్షులుజోగినిరాజువీరారెడ్డి,నార్లకాంటి దుర్గయ్య,నార్లకాంటి ప్రతాప్,నల్లనాగుల కృష్ణ,పెద్దింటి సాయిలు,సతీష్ చక్రవర్తి,నాగ శ్రీనివాస్ రెడ్డి,శ్రవణ్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ప్రదాత అంబేద్కర్

- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి
- మల్కాజిగిరి ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు అర్జున్












**అల్వాల్ , నవభూమి ప్రతినిధి, మే 4:** బడుగు బలహీన వర్గాల బ్రతుకులకు ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మల్కాజ్గిరి ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు అర్జున్ కొనియాడారు. ప్రతి ఆదివారం నిర్వహించే జ్ఞానమాల కార్యక్రమంలో అర్జున్ పూలమాలవేసి నివాళు లర్పించారు . 17వ వారం, చింతల్ బస్తీ మహనీయుల విగ్రహాలకు నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు . ప్రపంచ మేధావి భారతరత్న, భారత రాజ్యాంగ పితామహుడు, బడుగు బలహీన వర్గాల బ్రతుకు ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించిన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఉపేందర్, కుమారస్వామి, నీలం సతీష్,రాజు ,జస్వంత్, జగ మహేష్, శ్రీనాథ్, శివ, అక్బర్, పరమేష్, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు. భారత రాజ్యాంగం వర్ధిల్లాలిఅంటూ నినాదాలు చేశారు

**లోతుకుంటలో 113 వారం జ్ఞానమాల**

విశ్వరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం లోతుకుంటలో 113వ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు ఏ రాజేష్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు . కార్యక్రమంలో జ్ఞానమాల నిర్వహణ కమిటీ సభ్యులు అస శ్రీరాములు పాల్గొన్నారు.

**యాప్రాల్‌లో 67వ జ్ఞానమాల కార్యక్రమం**

ఆదివారం యాప్రాలు అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో 69 వ జ్ఞానమాల కార్యక్రమం విజయవంతంగా సాగింది. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు మరియు మహిళా సభ్యులకు కూడా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతము చేశారు వారందరికీ సంఘము తరఫున ధన్యవాదములు తెలియజేసారు.

**కౌకూర్‌లో 67వ వారం జ్ఞానమాల**

ఆదివారం మచ్చ బొల్లారం133 డివిజన్. కౌకూర్ గ్రామంలో జై భీమ్ సేన ఫైట్ ఫర్ రైట్స్ వారి ఆధ్వర్యంలో. 67 వ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో దారుపల్లి సర్వేష్ .రావుల విరన్ కుమార్. వై రవి. మహనీయులకు పూలమాల అలంకరణ చేయగా. అంబేద్కర్ మహిళా నాయకురాలు దొంతు లక్ష్మీబాయి. హెచ్. మంగ. డి ఎం శ్యామ్ రావు. దళితరత్న పోతరాజు శ్రీనివాస్. (జె బి ఎస్) ఉపాధ్యక్షులు గుమ్మడి బాల నరసింహ మొదలగు వారు పాల్గొని. మహనీయులకు జై భీమ్ నినాదాలతో ఘనంగా నివాళులు అర్పించారు.

# ప్రారంభమైన కన్యకా పరమేశ్వరి సమేత నగరేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠమహోత్సవాలు







**అల్వాల్, నవభూమి ప్రతినిధి , మే 4 :** అల్వాల్ పట్టణ పరిధి సాయి సూర్య ఎంక్లేవ్, మురళీకృష్ణ కాలనీలో ఐస్ ఫ్యాక్టరీ రోడ్ లప్పం గోదాం సమీపంలో అది వారం శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి సమేత నగరేశ్వర స్వామి దేవస్థానం, విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఆరంభమైంది. ఉదయం గణపతి పూజ, దేవత ఆహ్వానము, యాగశాల ప్రవేశము, ప్రధాన కలశ స్థాపన చండీయాగము ప్రారంభించారు. బ్రహ్మోత్సవ కార్యక్రమాలు ఈ నెల 4వ తేదీ ఆదివారం నుండి 8వ తేదీ గురువారం వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయని దేవాలయ కమిటీ పేర్కొన్నారు. ప్రతినిత్యం చతుర్వేద పారాయణములు, రామాయణము, శ్రీ మత్ భాగవత పారాయణంలు జరుగుతాయని, కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి మరియు స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ప్రతిష్టాపన చార్యులు బ్రహ్మశ్రీ తెగుళ్ల సనాతన సారథి కృష్ణ యజుర్వేద పండితులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సిరిపురం ఆనందబాబు, ప్రొద్దుటూరు నాగేశ్వరరావు, అమర శ్రీను, ఉప్పల రాంబాబు, గంగాధర్ పెద్ది రమేష్, తదితరులు పాల్గొన్నారు

# రాఘవేంద్ర కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా







**కుత్బుల్లాపూర్- మే 4:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి రాఘవేంద్ర కాలనీ లో రోడ్డు,డ్రైనేజీ శానిటైజెషన్ సమస్యలతోఇబ్బందిపడుతున్నామని కాలనీ వాసులు తెలియజేయడంతో కాలనీ వాసులతో కలిసి కాలనీ లో పర్యటించి కాలనీ లో ఉన్న సమస్యల వివరాలను కాలనీ వాసులను అడిగి తెలుసుకున్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో కాలనీఅధ్యక్షులుబీ.వీనారాయణ,132 జీడిమెట్ల డివిజన్ బీజేపీ అధ్యక్షులు జోగిని రాజు,ఏ.ఉమాపతి రావు,బి. సతీష్,ఆర్.చంద్రమౌళి,వి.శ్రీకాంత్,సతీ-ష్చక్రవర్తి,పి.వి.శ్రీనివాస్,ఉపేంద్ర,ఎం.కోటేశ్వర్ రావు,రాములు గౌడ్,మహేందర్ రెడ్డి,మల్లేష్ గౌడ్,మాధవ రెడ్డి,జ్ఞానేశ్వర్ గౌడ్,రామానుజం,ఎచ్.డి.ఎఫ్.సి. రాజు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి కాంగ్రెస్ నేత మేకల రమేష్ గృహప్రవేశానికి హాజరైన బీజేపీ నేత వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్‌పల్లి మే 4, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి 121 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేకల రమేష్ కొత్తగా నిర్మించిన నివాసంలో గృహప్రవేశ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు అతిథిగా హాజరయ్యారు. శ్రీ సత్యనారాయణ స్వామివారి వ్రతానికి సాక్ష్యులై తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం రమేష్‌ను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. తన ఆహ్వానాన్ని మన్నించి కార్యక్రమానికి విచ్చేసినందుకు రమేష్ ప్రత్యేకంగా సన్మానం చేసి, రాజేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు

# మానసిక ప్రశాంతతకు పార్కులు ఎంతో దోహదం: ఎంపీ ,ఎమ్మెల్యే







**కుత్బుల్లాపూర్ - మే 4:( నవభూమి ప్రతినిధి)** గాజుల రామారం డివిజన్ మహాదేవపురంలో 90 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన మహదేవపురం పార్కును ఎంపి ఈటెల రాజేందర్, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద గారితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూపిల్లలఆటవిడుపుకు, పెద్దలకు మానసిక ప్రశాంతతకు చేకూర్చడంలో పార్కులు ఎంతగానో ఉపయోగపడతాయని, పార్కులను పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, ఇబ్రహీం ఖాన్, తెలంగాణ సాయి, చెట్ల వెంకటేష్, సుంకరి చందు, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, ఆంజనేయులు, రాములు గౌడ్, వహీద్, దూలప్ప, బోయిని మహేష్, శివ నాయక్, ప్రసాద్, మహదేవపురం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రసాద్ బాబు, ఉపాధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, రంగా రావు, కోశాధికారి ప్రభాకర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ రామచంద్ర రెడ్డి, ప్రవీణ్ కుమార్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# దరువు అంజన్నకు గద్దర్ ఐకాన్ 2024 అవార్డు ప్రదానం

- తెలంగాణ ఉద్యమంలో దరువు అంజన్న ది కీలకపాత్ర
- గడ్డం ప్రసాద్ శాసనసభ స్పీకర్
- దరువు అంజన్న మా నాన్నతో కలిసి ఉద్యమంలో ప్రయాణం చేశారు : వెన్నెల గద్దర్ టిఎస్ఎస్ చైర్మన్
- దరువు అంజన్న నికార్సైన ఉద్యమకారుడు :విమలక్క





**కుత్బుల్లాపూర్ - మే 4:(నవభూమి ప్రతినిధి)** గద్దర్ ప్రపంచ చరిత్రలో నిలిచిపోయాడని అతని బ్రతుకంతా ప్రజలతోనే గడిపాడని దళిత బహుజన వాడల్లో వెలుగైనాడని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు, సాయి అలేఖ్య సాంస్కృతిక సంస్థఆధ్వర్యంలోభాస్కరఆడిటోరియంలో జరిగిన గద్దర్ ఐకాన్ అవార్డ్స్ 2024 ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు, కాంగ్రెస్ ప్రభుత్వం గద్దర్ చేసిన సేవలను గుర్తించి ఆయన పేరు మీద గద్దర్ అవార్డులు ఇస్తుందని ఆయన గుర్తు చేశారు, తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల గద్దర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం మా నాన్న త్యాగాలను గుర్తించి గద్దర్ అవార్డుల పేరున గొప్ప కార్యక్రమం చేపట్టడం హర్షనియమన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులకు పెద్దపీట వేస్తుందని అన్నారు, టూరిజం శాఖ చైర్మన్ పటోళ్ల రమేష్ రెడ్డి మాట్లాడుతూ గద్దర్ చేసిన సేవలు మరువలేవని ఆయన పేరుమీద అవార్డు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని అన్నారు, సాయి అలేఖ్య సాంస్కృతిక సంస్థను అభినందించారు , ప్రజా గాయని విమలక్క మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించిన ఇంతమంది కళాకారులను గుర్తించడం చాలా హర్షించదగ్గ విషయమని అన్నారు, టూరిజం శాఖ మాజీ చైర్మన్ శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ సాయి అలేఖ్య సాంస్కృతిక సంస్థ కళాకారుల పట్ల ఎంతో శ్రద్ధ వహించి వారిలో నిగూఢమైనటువంటి కళను వెలికి తీసే ప్రయత్నం చేస్తుందని వారి సేవలు అభినందనీయమన్నారు. సభకు వేణుగోపాల చారి అధ్యక్షత వహించారు, సీ ఎల్ యాదగిరి, చైతన్య పాటశాలల చైర్మన్ శివరాత్రి యాదగిరి, వీర భోగ వసంత రాయులు అతిథులుగా పాల్గొన్నారు,

ఇందులో భాగంగా ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన అరుణ అశోక్ దంపతులను ముఖ్య అతిథులు శాలువా కప్పి సత్కరించారు, అవార్డు గ్రహీత దరువు అంజన్న మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తాను చేసిన త్యాగాన్ని గుర్తించి గద్దర్ ఐకాన్ అవార్డు 2024 కు ఎంపిక చేసిన సాయి అలేఖ్య సాంస్కృతిక సేవా సంస్థ చైర్మన్ అరుణ గారిని పేరుపేరునా అభినందించారు, గద్దర్ అవార్డు అందుకోవడం చాలా గర్వంగా ఉందని అన్నారు ఈ సందర్భంగా కళాకారులు పాడిన పాటలు అలరించాయి.

# గుండాల మాజీ సొసైటీ చైర్మన్ ముకుందాచారి మృతి

- విప్లవ జోహార్లు అర్పించిన ఎంఎల్, సిపిఐ పార్టీల నాయకులు

**గుండాల మే 4 నవభూమి:** గుండాల గ్రామానికి చెందిన మాజీ సొసైటీ చైర్మన్ ముకుందాచారి శనివారం రాత్రి అకాల మరణం చెందారు. విప్లవ పోరాటాల గడ్డ అయినా గుండాలలో జన్మించిన చారి 1980లో విప్లవ రాజకీయాలకి ఆకర్షతులై సిపిఐ ఎంఎల్ ఉమ్మడి పార్టీలో చేరి కొంతకాలం పని చేశారు. ప్రజాపంథా పార్టీలో చేరి పేద ప్రజల అభివృద్ధి కోసం అనేక ప్రజా ఉద్యమాలు నిర్మించిన ఘన చరిత్ర తనది. ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలు సాగు చేసుకుంటున్న పోడు భూములు నరికించడంలో తను క్రియాశీలక పాత్ర పోషించాడు. పోడు భూములు నరికించే క్రమంలో అనేక కేసులు పాలై జైలు జీవితం గడిపిన నాయకుడు. అలాగే గుండాల మండల ప్రజల మధ్య వైరుధ్యాలు అనేకం పరిష్కరించిన మంచి మనస్తత్వం కలిగిన నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. అలాగే కోపరేటివ్ సొసైటీ చైర్మన్ గా ఉంటూ రైతులకు అనేక సేవలందించాడు.

# జాతీయ పురస్కారం అందుకున్న పంచముఖాచార్యులు



**ఖమ్మం, నవభూమి మే 4:** తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మాచవరం సేవ ఫౌండేషన్ సంయుక్తంగా 2025 సంవత్సరంలో అందజేస్తున్న జాతీయ పురస్కార సన్మాన పత్రాన్ని ఖమ్మం జిల్లా వేపకుంట్ల గ్రామానికి చెందిన ప్రముఖ వాస్తు సిద్ధాంతి మోడేపల్లి పంచముఖాచార్యులు అందుకున్నారు. హైదరాబాదులోని త్యాగరాయ గాన సభలో జరిగిన కార్యక్రమంలో మాచవరం సేవ ఫౌండేషన్ మహానంది జాతీయ పురస్కారాన్ని అందజేశారు. వాస్తు సిద్ధాంతి రంగంలో, శ్రీ శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ప్రధాన అర్చకులుగా అందించిన విశిష్ట సేవలను గుర్తించిన సేవా ట్రస్టు ఈ పురస్కారాన్ని అందజేసింది. ఈ సందర్భంగా పురస్కార గ్రహీత మోడేపల్లి పంచముఖాచార్యులు మాట్లాడుతూ తనకు 2025 సంవత్సరానికి గాను మాచవరం సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ పురస్కార సన్మాన పత్రంతో పాటు మహానంది జాతీయ పురస్కారాన్ని బహుకరించిన తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా అక్యుపంచర్ రంగంలో విశిష్ట సేవలు అందించిన ఖమ్మం నగరానికి చెందిన కొణపర్తి లలితకు జాతీయ పుష్కార సన్మాన పత్రంతో పాటు మహానంది జాతీయ పురస్కారాన్ని అందజేశారు.

# త్రివేణి లో టెన్త్ పరీక్షా ఫలితాల ప్రభంజనం



**భద్రాచలం మే 4 నవభూమి ప్రతినిధి:** త్రివేణి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న యం. నిఖిల్ 587/600 మార్కులతో భద్రాచలం డివిజన్ టాప్ ప్లేస్ లో నిలిచాడు. అదేవిధంగా వై గీతా మాధురి 583/600, ఎస్. లక్ష్మీ హాసిని 582/600, డి. కార్తికేయన్ 581/600 మరియు పి వర్షిత 581/600 వంటి టాప్ మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. త్రివేణి పాఠశాలలో మొత్తం పదవ తరగతి విద్యార్థులు 89 మందికి గాను 57 మందికి పైగా 500 మార్కులతో విజయ డంకా మోగించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్. తెల్లం వెంకటరావు టాప్ ప్లేస్ లో నిలిచిన విద్యార్థులను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలోని పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో టాప్ ప్లేస్ లో నిలిచిన త్రివేణి పాఠశాలకు, సహకరించిన తల్లిదండ్రులకు మరియు బోధనా సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఇంత అత్యధిక శాతం మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులందరకి శుభాశీస్సులు అందించారు .త్రివేణి పాఠశాలలో ప్రతి సంవత్సరం పదవ తరగతి పరీక్ష ఫలితాలలో వారి యొక్క సత్తా చాటుతున్నందుకు ఈ ఘనవిజయానికి చక్కటి ప్రణాళికను రూపొందిస్తున్న యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నిరుపమ,ఏవో బాబురావు, వైస్ ప్రిన్సిపాల్ విమల, అకాడమిక్ ఇన్చార్జి నరేష్, క్యాంపస్ ఇన్చార్జి సందీప్, సురేష్, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# క్రీడా ప్రాంగణానికి కేటాయించిన స్థలంలో
# కబ్జా చేసిన 2 అక్రమ నిర్మాణాలను కూల్చేసిన యూత్

- అవినీతి మత్తులో రెవెన్యూ అధికారులు విధినిర్వహణలోవిఫలం,పలువురి మండిపాటు
- సైబరాబాద్ సిపి,జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తా, : తండా యువకులు





**కుత్బుల్లాపూర్ - మే 4:(నవభూమి ప్రతినిధి)**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మండలంలో రెవెన్యూ అధికారులకు తాండ యువకులు షాక్ ఇచ్చారు.తెలంగాణప్రభుత్వంయువత కోసం కేటాయించిన క్రీడా ప్రాంగణం కబ్జాలకు వేదిక అయ్యిందని అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని పలుమార్లు ఫిర్యాదు చేసిన రెవెన్యూ అధికారులుఅవినీతికిఅమ్ముడుపోయి చర్యలు తీసుకోలేదు.రెవిన్యూ గిరిదావర్ కబ్జాదారుల వైపు వత్తాసు పలుకుతుండడంతో తండా యువకులు ఏకమయ్యారు తండాలో క్రీడా ప్రాంగణం స్థలం లో అక్రమంగా నిర్మిస్తున్న రెండు అక్రమ నిర్మాణ గదులను యువకులంతా కలిసి కట్టుగా వచ్చి అక్రమ నిర్మాణాలను స్వయంగా కూల్చి వేశారు. నెల నెల లక్షల రూపాయలు వేతనాలు అందుకుంటున్న మండల ఎమ్మార్వో, గిరిధర్, సిబ్బంది అక్రమ నిర్మాణాల అడ్డుకోవడంలో విఫలమయ్యారని యువకులు మండిపడ్డారు. లక్షలు విలువ చేసే ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు కనుమరుగవుతుండడంతో తామే ఈ పని చేశామని యువకులు కరాకండిగా చెప్తున్నారు. తండా యువకుల చైతన్యం ఇతర ప్రాంతాల్లో కూడా ఉంటే అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయొచ్చని పలువురు అభినందించారు.ఇప్పటికైనా దుండిగల్ మండలంలో రెవెన్యూ అధికారులు తమ నెలనెల పొందుతున్న వేతనానికైనా సరిపడే పనులు చేసి ప్రభుత్వ స్థలాలు కబ్జాలు కాకుండా తండా యువకులను ఆదర్శవంతంగా తీసుకొని పనిచేయాలని ప్రజలు కోరుతున్నారు.యూత్ నిర్మాణాలను కూల్చితే పోలీసులకు ఫిర్యాదు చేసిన అక్రమ నిర్మాణదారుడుదుండిగల్ మండలం తండా టు లో ప్రభుత్వ సర్వే నంబర్ 684లో స్థానిక ఒక నాయకుడు కౌన్సిలర్ గా పోటీ చేసి ఓడిపోయిన వ్యక్తి క్రీడా ప్రాంగణం ప్రభుత్వం స్థలం కబ్జా చేసి అక్రమ నిర్మాణాలకు తెర లేపాడు. తనకు పాత ఇంటి నెంబర్లు ఉన్నాయని ఆ నంబర్ల ఆధారంగానే నిర్మాణాలను చేపడుతున్నానని ఎక్కడివో నెంబర్ లు ఇక్కడ చూపిస్తూ మేక పోతు గంభీర్యం ప్రదర్శిస్తూ తన పలుకు బడి ఉపయోగించి అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన యూత్ యువకుల పై దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో సంఘటన స్థలానికి పోలీసులు రావడంతో దాదాపు 100 మంది తండా యువకులు మేమేం ఏమి తప్పు చేశామ్,గత ప్రభుత్వం క్రీడా ప్రాంగణం మంజూరు చేసిందని ఇప్పుడు అది కబ్జా అవుతుంది అని అధికారులకు చెప్పామన్నారు. అయినా వారు కబ్జాల పై చర్యలు తీసుకోక పోవటం తో అధికారులు చేయవలసిన పని వారు చేయకపోతే మేం చేసాము అంటూ పోలీసులకు సైతం స్పష్టంగా వివరణ ఇచ్చారు. అయితే కబ్జా చేసిన వ్యక్తి ని వదిలి పెట్టి యువకులపై పోలీసులు పడటం కొసమెరుపు.ఇప్పుడు రెవెన్యూ అధికారులు కబ్జా దారుడు పై చర్యలు తీసుకుంటారా, లేక తూతూ మంత్రపు చర్యలు చేపట్టి మమ అనిపిస్తారా మంచి పని చేసిన యువకుల మీద కేసులు పెడుతామణి బేద్రిస్తున్నారని యువకులు తతెలిపారు. యువకుల మీద కేసులు నమోదు చేస్తే సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్‌తో పాటు, సైబరాబాద్సీపీకార్యాలయంలో ముందు న్యాయ పోరాటం చేస్తామని యువకులు తెలిపారు

# వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యానికి బలైతున్న సోంపల్లి రైతులు

- రైతుల ఆవేదనను అర్థం చేసుకొని, సంబంధిత అధికారులు
- లారీల కొరత, గన్ని బ్యాగ్స్ కొరతలతో రైతు కుదేలు
- అకాల వర్షాలతో కన్నీరు మున్నీరవుతున్న రైతన్నలు



**బూర్గంపాడు మే 4 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సోంపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం ఆ గ్రామల రైతుల పాలిట శాపంగా మారింది. ధాన్యం కొనుగోలు మారాలి కానీ ఇక్కడ పరిస్థితులు దానికి భిన్నంగా రైతుల పాలిట శాపంగా మారుతున్నాయి. ఓ పక్క అధిక వర్షాలతో వాతావరణం రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తుంటే, మరోపక్క వ్యవసాయ సంబంధిత అధికారులు పనితీరుతో రైతులు అసహనం చెందుతున్నారు. రైతు పండించిన దాన్యం దాదాపు నెల కావస్తున్న ఎగుమతులు జరగక ఎక్కడి చూసిన ధాన్యం కుప్పలు అక్కడే నిల్వ ఉంటున్నాయి. అధిక వర్షాలతో రైతులు దిక్కుతోచక అప్పుచేసి తారుబల్లాలు కొనుక్కొని ఎగుమతులు జరుగుతాయని కళ్ళల్లో ఒత్తులు పెట్టుకొని ఎదురు చూస్తున్నప్పటికీ వ్యవసాయ అధికారుల్లో ఎటువంటి చలనం రావట్లేదు. గన్ని బ్యాగ్స్, లారీల కొరత కారణాలను చూపుతూ రైతులకు పంగనామాలు పెడుతున్నారు. రైతు దాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుంటే పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర లభిస్తుందన్న ఆశను కాస్త నిరాశ పరుస్తున్నారు. సంబంధిత వ్యవసాయ అధికారులు చొరవ తీసుకొని సోంపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని రైతులు కోరుతున్నారు

# పాల్వంచలో ఘనంగా జలగం వెంగళరావు 103 జయంతి వేడుకలు





**పాల్వంచ మే 4 నవభూమి ప్రతినిధి:** జలగం యువసేన ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ సర్దార్ జలగం వెంగళరావు 103వ జయంతి వేడుకలను స్థానిక పూర్ణ టీ స్టాల్ ప్రాంగణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి జలగం వెంగళరావు చేసిన కృషి ఎంతో గొప్పదని, కేంద్ర మంత్రిగా ఆయన చేసిన సేవలు అనిర్వచనీయమని, ఉమ్మడి ఖమ్మం జిల్లాను అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత ఆయన సొంతం అని అన్నారు. జిల్లాకు సింగరేణి, నవభారత్, స్పాంజ్ ఐరన్, ఐటిసి, హెవీ వాటర్ ప్లాంట్ వంటి ఎన్నో పరిశ్రమలను తీసుకువచ్చి, ఉపాధి అవకాశాలు కల్పించారని, ఎన్నో ప్రాజెక్టుల ద్వారా వ్యవసాయ రంగానికి ఊపిరిపోశారని అన్నారు. కిన్నెరసాని వంటి ప్రాజెక్టుల ద్వారా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేశారని అన్నారు. ఆయన సేవలు ఎన్నటికీ మరువలేనివని, ఆ మహానుభావుని చరిత్రను పాఠ్యపుస్తకాలలో ప్రచురించి భవిష్యత్ తరాలను అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు.